


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

29 మంగళవారం సెప్టెంబర్ 2026 పేజీలు: 3


## చిన్నారుల ఆరోగ్యానికి కూటమి సర్కార్ శ్రీ రామరక్ష

- ఆరోగ్యకరమైన సమాజ స్థాపనకు కూటమి ప్రభుత్వం సేవలు భేష్
- పోలవరం జిల్లాలో 'జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి



**రంపచోడవరం-సత్య నిష్ఠ**

పోలవరం జిల్లా భావితరాల వారసులులైన చిన్నారుల ఆరోగ్యమే ప్రధాన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రంపచోడవరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ మరియు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ఆర్ బి ఎస్ కె సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమెకు కార్యక్రమ నిర్వాహక సిబ్బంది సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నారుల ఆరోగ్య విషయంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా వ్యవహరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక శిబిరంలో 1 సంవత్సరం నుండి 19 సంవత్స రాల వయస్సు గల బాల-బాలికల కు నులిపురుగుల నివారణ మాత్ర లను పంపిణీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. తద్వారా పిల్లల్లో రక్తహీనతను తగ్గించి, వారిలో రోగనిరోధక శక్తిని పెంచడం జరుగుతుందన్నారు. అలాగే వారి శారీరక-మానసిక ఎదుగుదలను పెంచడమే లక్ష్యంగా ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అనంతరం ఆమె చేతులు మీదుగా 'అల్బెండజోల్' మాత్రలు చిన్నారులకు వేసారు. ఒకవేళ ఈ రోజు మాత్రలు వేసుకొని వారికి మరలా వీరందరి కోసం అక్టోబర్ 5, 2026 న ప్రత్యేకంగా 'మాప్ అప్ రోజు' నిర్వహించి. మాత్రలు వేసే ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని పిల్లలందరికీ నూరు శాతం మాత్రలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు సూచించారు. ప్రాథమిక దశలోనే నులి పురుగులను నిర్మూలించడం ద్వారా పిల్లల భవిష్యత్తుకు ఆరోగ్యకరమైన పునాది వేయవచ్చని ఆమె స్పష్టం చేశారు,దీనిలో తల్లిదండ్రులందరూ తమ పిల్లలకు బాధ్యతగా ఈ మాత్రలు వేయించాలని సూచించారు. నులిపురుగుల తీసుకునే వారు పాటి ంచాల్సిన జాగ్రత్తలుపై అవగాహన కల్పించారు.

**గుణాత్మక విద్యాబోధనలో రాజీపడొద్దు**

విద్యార్థులకు అందించే విద్యావిధానంలో ఎలాంటి రాజీ లేని విధంగా బోధన సాగించాలని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ , ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రంప చోడవరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆమె సోమవారం ఆకస్మిక పర్యవేక్షణలు చేశారు. ఈ సందర్భంగా ఆమె కొద్దిసేపు విద్యార్థులతో ముచ్చటిం చారు. ఉపాధ్యాయులు సక్రమంగా పాఠశాలకు వస్తున్నారా.. పాఠాలు చెబుతున్నారా... భోజనం పెడుతున్నారా అంటూ పలు ప్రశ్నలు వేసారు. విద్యార్థులు సమాధానం విన్న ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆమె వంటసాలను పరిశీలించిన ఆమె పలు సూచనలు చేశారు. విద్యారులకు అందించే ఆహార మెనూలో ఎలాంటి మార్పులు లేకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమలు చేయాలన్నారు. పూర్తి నాణ్యతతో ఉండేలా చూడాలన్నారు. వారికి అందించే ప్రభుత్వపరంగా అవసరమైన అన్ని వసతులు సక్రమంగా కల్పించాల్సిన అవశ్యకత ఉందన్నారు. సిబ్బందికి గానీ విద్యార్థులకు గానీ ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నేరుగా తన దృష్టిలో పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఆమె వెంట వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లతీఫ్ షాప్ గుట్టపైన భారీ బ్లాస్టింగ్

- ఇండ్ల మీద పడుతున్న రాళ్ల ముక్కలు
- పర్మిషన్ రద్దు చేయాలనికోరుతున్న ప్రజలు
- కలెక్టర్ కు వినతిపత్రం అందజేత



**నల్లగొండ-సెప్టెంబర్ 28( సత్యనిష్ఠ ):** ఆదివారం రాత్రి లారీల ఆఫీస్ వెనుక గుట్ట మీద భారీ బాంబ్ బ్లాస్టింగ్ జరగడంతో భారీ శబ్దాలతో రాళ్లు ఇండ్ల మీద పడి రేగులు పగిలిపోయినాయి. త్రుటిలో తప్పిన ప్రాణాప్రాయం ఇంతకుముందు ఎన్నోసార్లు చెప్పినాము వినకుండా రాత్రి పగలు తేడా లేకుండా బ్లాస్టింగ్ చేస్తున్నారు ప్రజలు ప్రాణాలను చెలగాటం ఆడుకుంటున్నారు. ప్రాణాలుగుప్పెట్లో పెట్టుకుని అక్కడ నివసిస్తున్నారు. అదే విషయాన్ని సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కి కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.మరియు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కూడా కేసు పెట్టడం జరిగింది. తక్షణమే ఇచ్చిన పర్మిషన్ను రద్దు చేయాలని మాధవ నగర్ 12 డివిజన్ ప్రజలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఖాసిం బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి, బేరి నాగరాజు ,రియాజ్, నజీర్, రియాజ్ ,అస్మా ,ఇమామ లతీఫ్ ,అబ్దుల్ సాబ్, ఉస్మాన్ పాల్గొన్నారు.

## ప్రజలను నిండా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

**మండల సమన్వయ కమిటీ సభ్యులు,అనంతుల ఆంజనేయులు**



**కోదాడ - సెప్టెంబర్ 28 (సత్య నిష్ఠ)** కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాల హామీలు, అమలు కానివి, హామీలు ఇచ్చి ప్రజలను నిండా ముంచిందని, నడిగూడెం మండల సమన్వయ కమిటీ సభ్యులు బృందావనపురం గ్రామ మాజీ సర్పంచ్ అనంతుల ఆంజ నేయులు అన్నారు. నడిగూడెంలో ఆయన విలేకరుల తో మాట్లాడుతు ఏడాది కి నియోజక వర్గానికి 3500 ఇండ్లు అని చెప్పి మూడు సంవత్సరాలు గడిచిన, సంవత్స రానికి 3500 చొప్పున, మూడు సంవత్సరాల కు ఎన్ని ఇండ్లు కట్టారని, ఒంటె పెదవుకు నక్క ఆశ పడ్డట్టు ప్రజలు ఆశ తో ఎదురు చూస్తున్నారు. కానీ ఇందిరమ్మ ఇల్లు మాత్రం అందటం లేదు. మండలం లో పైలట్ గ్రామంగా కాగీత రామచంద్రపురం గ్రామాన్ని ఎంపిక చేసిన విషయం విధితమే, ఆరు మండలాల లో ఆరు గ్రామాల ను ఎంపిక చేసి ఒక్కో గ్రామానికి 600 ఇండ్లు అని చెప్పి చివరకు 180 ఇండ్లకు మాత్రమే మంజూరు చేసి 180 ఇండ్లకు బిల్లులు సక్రమంగా అందక లబ్ధిదారుల ను అనేక ఇబ్బందుల కు గురి చేశారని మండల బిఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామా లకు ఇందిరమ్మ కమిటీ లు వేసి కాంగ్రెస్ కార్యకర్తల కు మాత్రమే పేర్లు రాసుకొని, కార్యదర్శుల తో కుమ్మక్కై గ్రామాల లో ఇందిరమ్మ ఇండ్ల పేరు మీద ఆన్లైన్ చేసినాము అని ఇందిరమ్మ ఇల్లు వస్తుందని ఇందిరమ్మ కమిటీ వారు డబ్బుల దందా చేస్తున్నారు. గ్రామాల లో గ్రామ సభలు జరిపి గ్రామ సభల ద్వారా నిజమైన లబ్ధిదారుల ను గుర్తించి వారికి ఇండ్లు కేటాయించా లని, లేని యెడల బి.ఆర్.ఎస్ ఆధ్వర్యం లో ఇందిరమ్మ కమిటీ ల దోపిడీ ని బయట పెట్టి నిజమైన లబ్ధిదారుల కు న్యాయం జరిగే విధంగా పోరాడతా మనీ అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం లో డబల్ బెడ్ రూమ్ లతో నిజమైన లబ్ధిదారుల ను గుర్తించి వారిలో లాటరీ పద్ధతి ద్వారా ఎన్నుకొని ఎటువంటి అవినీతి జరగ కుండా పార దర్శకత తో డబుల్ బెడ్ రూమ్ లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో లో పొందు పరిచిన హామీలు కొన్ని మాత్రమే అమలు చేస్తున్నారని, ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న పథకాలను కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## విబిజి రాంజీ ఉపాధి పనులపై ప్రణాళికలు సిద్ధం చేయాలి

**ఎంపీడీవో మల్సూర్ నాయక్**



**కోదాడ - సెప్టెంబర్ 28 (సత్యనిష్ఠ)** కోదాడ నియోజకవర్గంలోని నడిగూడెం మండలంలో అన్ని గ్రామాల్లో 2026 - 27 ఆర్థిక సంవత్సరా నికి చేపట్ట బోయే వి.బి జీ రాంజీ ఉపాధి హామీ పనుల పై గ్రామాల్లో ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీడీవో మల్సూర్ నాయక్ కోరారు. సోమవారం మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయం లో వి. బి. జి రాంజీ ఉపాధి హామీ పనులపై సర్పంచ్ లకు, పంచాయతీ కార్యదర్శుల కు నిర్వహించిన అవగాహన సదస్సు లో పాల్గొని మాట్లాడు తూ 374 రకాల పనులను వి బి జి రాంజీ ఉపాధి హామీ ద్వారా చేపట్టవచ్చని తెలిపారు. కార్యక్రమం లో నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్, బృందావన పురం సర్పంచ్ కంభంపాటి సరిత చైతన్య, ఎక్లాస్గంపేట సర్పంచ్ నరసింహారావు, తెల్లబల్లి సర్పంచ్ విమలపంగు సరోజినీ రంగయ్య, శ్రీరంగాపురం సర్పంచ్ పాటిబండ్ల రుక్మిణి వెంకటేశ్వర్లు, ఏపీఓ శ్రీనివాసరావు, ఈసీ శ్రీనివాస్, నడిగూడెం పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, టి ఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## యువత వ్యాపార రంగాల్లో రాణించాలి

### నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్



కోదాడ - సెప్టెంబర్ 28 (సత్యనిష్ట) గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత వ్యాపార రంగాల్లో రాణించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రం లో సిరిపురం గ్రామానికి చెందిన యువకుడు అబ్దుల్ సలీం నూతనంగా ఏర్పాటు చేసిన మన మొబైల్ జోన్ సెల్ షాపు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడు తూ యువత చెడు మార్గాలకు బానిసలు కాకుండా, సన్మార్గంలో నడుస్తూ ఉపాధి రంగాలను ఎంచుకొని స్వశక్తి తో ఎదగాలని సూచించారు. కష్టమర్ల కు మంచి సర్వీస్ అందిస్తూ అందరి మన్ననలు పొందాలన్నారు. నూతనంగా ప్రారంభించిన సెల్ షాప్ దిన దిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో నాయకులు కాసాని వెంకటేశ్వర్లు, గుండు శ్రీనివాస్, ఒట్టికూటి చలపతి, పసుపులేటి రఘు, ప్రొప్రైటర్ అబ్దుల్ సలీం, పలువురు స్నేహితులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సూర్యాపేటకు తరలిన కాంగ్రెస్ నాయకులు



కోదాడ - సెప్టెంబర్ 28 (సత్యనిష్ట) తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి (అమ్మ) ఆదేశం మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే దిష్టి బొమ్మ దగ్ధం కార్యక్రమానికి నడిగూడెం మండల వ్యాప్తంగా నాయకులు బయలు దేరారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ ఏకపక్ష నిర్ణయాల తో సర్ ప్రక్రియ ను తప్పు దోవ పట్టించిన విషయంపై దిష్టి బొమ్మ దగ్ధం చేయుట కొరకు నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో అన్ని గ్రామాల నాయకులు ఈ కార్యక్రమము లో పాల్గొనట కొరకు సూర్యా పేట బయలు దేరని నడిగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొక్క బిక్షపతి నాయకత్వంలో బయలు దేరారని ఈ కార్యక్రమం లో నడిగూడెం మండల కేంద్రం సర్పంచ్ గుండు శ్రీనివాస్, రామాపురం సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బూత్కూరి వెంకట్ రెడ్డి, మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ లు గుండు పద్మ శ్రీనివాస్, బడేటి వెంకటేశ్వర్లు, నడిగూడెం ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, బృందావనపురం మాజీ సర్పంచ్ రేపాల ఉషారాణి పురుషోత్తం, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు, నాయకులు గుండు మహేందర్, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు యువజన సంఘాల నాయకులు, వివిధ హోదాల లో ఉన్న ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసి లు, మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో బయలుదేరి వెళ్లిన వారిలో ఉన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభం

- **పిత్ర మహాలయ పక్షాల సందర్భంగా 15 రోజుల పాటు నిత్యాన్నదానం**
- **అన్నదానం పుణ్యకార్యం మున్సిపల్ కమిషనర్**



కోదాడ - సెప్టెంబర్ 28 (సత్యనిష్ట) అన్నదానం పుణ్య కార్య మని కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నారు. సోమవారం కోదాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యం లో పట్టణం లోని రంగా థియేటర్ లో పిత్ర మహాలయ పక్షాల సందర్భంగా ఏర్పాటు చేసిన 15 రోజుల అన్నదాన కార్యక్రమన్ని ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. మొదటి రోజు అన్నదాన దాతగా గాదంశెట్టి అశ్వద్ధ నారాయణ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు గాదంశెట్టి శ్రీనివాసరావు వ్యవ హరించారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ నేటి నుండి 15 రోజుల పాటు పిత్ర పక్షాల సందర్భంగా పేదల కు నిరంతరం అన్నదాన కార్య క్రమం కొన సాగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్య వైశ్య సంఘం నాయకులు పైడిమర్రి సత్తి బాబు, పైడిమర్రి నారాయణ రావు, పందిరి సత్య నారాయణ, గరినే ఉమా, శ్రీధర్, చల్లా ప్రకాష్, ఇరుకుల్లా చెన్న కేశవ రావు, కొత్తూరు శ్రీను, శంకర్, సాయి, చీదెళ్ల హనుమంత రావు, వెంపటి ప్రసాద్, పైడిమర్రి రామారావు, బండారు సాంబశివ రావు జగన్మోహన రావు సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## యూపీ లెవెల్ హిందీ కాంప్లెక్స్ మీటింగ్ జడ్పీహెచ్ఎస్ నడిగూడెం



కోదాడ-సెప్టెంబర్ 28 (సత్యనిష్ట) జడ్పీహెచ్ఎస్ నడిగూడెం పాఠశాల లో యూపీ లెవెల్ హిందీ కాంప్లెక్స్ సమావేశము జరిగింది. ఈ సమావేశానికి కాంప్లెక్స్ ప్రధా నోపాధ్యాయు రాలు ఆర్ శ్రీదేవి అధ్యక్షత వహించి పాఠశాల లో హిందీ బోధన గురించి తెలుసు కొని సూచనలు చేశారు. ఎండి మౌలానా మరియు ఎస్.కె రంజాన్ బేగం ఆర్పీలు గా వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి వనం సత్యనారాయణ మాట్లాడుతూ పాఠశాలల్లో హిందీ ఉపాధ్యాయులు అందరూ పాఠశాల విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు . ఈ సమావేశం లో ఉపాధ్యాయులు తీసుకుని వచ్చిన టిఎల్ఎం ను కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఎంఈఓ వారి సమక్షంలో ప్రదర్శించడం జరిగింది. ఉపాధ్యాయులు పిల్లలకు ఉపయోగ పడే టిఎల్ఎం ను చాలా అద్భుతంగా తయారు చేశారు. ఇదే కాంప్లెక్స్ సమావేశం లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించు కొని సన్మానం పొందిన హిందీ ఉపాధ్యాయు లు సాజిదా ని, నిర్మల ని, పర్వీన్ ని మరియు రాజశేఖర్ ని కాంప్లెక్స్ సమావేశంలో సన్మానించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు సిఆర్పిలు పాల్గొన్నారు.

## మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఎంఎస్ఎఫ్ గరిడేపల్లి మండల అధ్యక్షులుగా బుడిగ చక్రవర్తి

**మాదిగ విద్యార్థులు పడుతున్న సమస్య లపై నిరంతర పోరాటం**

**సత్య నిష్టం ఆర్ సి హుజూర్నగర్ గరిడేపల్లి**



మాదిగ విద్యార్థులు పడుతున్న సమస్యలపై యమ్ ఎస్ యఫ్ నిరంతరం పోరాటం చేస్తుంది అని సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ పందిటి నవీన్ కుమార్ మాదిగ అన్నారు సోమవారం మండల కేంద్రం లో యమ్ ఎస్ ఎఫ్ నూతన మండల కమిటీని ఆ సంఘం మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి మాదిగ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాలను సారం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న యూనివర్సిటీలు,డిగ్రీ కాలేజీలు, జూనియర్ కాలేజీలు మరి వివిధ విద్యాసంస్థలలో మాదిగ స్టూడెంట్స్ పడుతున్న ఇబ్బందులు గుర్తించి ఫీజు రియంబర్స్మెంట్ హాస్టల్ వసతిలో ఉండే సౌకర్యాలు కానీ, విదేశీ విద్యలో కానీ,విద్యకు సంబంధించి ఇంకా వివిధ రకాల లోపాన్ని గుర్తించి, మాదిగ జాతికి ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రతి ఒక్కరిని చదువుకునే విధంగా ఎడ్యుకేట్ చేయడం, వారి హక్కులను పొందే విధంగా చూడాలని నేటి సమాజంలో విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఆ ప్రకారం సూర్యాపేట జిల్లాలో కూడా కమిటీలు వేస్తున్నామని తెలిపారు అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు ఎమ్ ఎఫ్ మండల అధ్యక్షులు బూడిగ చక్రవర్తి ని ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి నకిరేకంటి రవిమాదిగ, ఉపధ్యక్షులు దూరే వినోద్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి బరిగల సతీష్ మాదిగ, కోశాధికారి ఆలంపల్లి శేఖర్ మాదిగ, రాయినిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు తిమోతి రాజు, మాచర్ల కనకయ్య, మచ్చ గురేష్, మాచర్ల నాగార్జున, మచ్చ సురేష్, పిట్ట వెంకటేష్, మచ్చ నాగార్జున,మచ్చ విష్ణు, వట్టెపు మధు,సతీష్, మచ్చ ఆదాం మొదలైన వారు పాల్గొన్నారు.

# షహీద్ భగత్ సింగ్ స్ఫూర్తితో ఓట్ల దొంగలను తరిమికొడదాం

**ములకలపల్లి రాములు పిలుపు**



**కోదాడ - సెప్టెంబర్ 28 (సత్యనిష్ట)** 78 ఏళ్ల స్వతంత్ర భారతానికి ప్రజాస్వామ్యానికి ప్రమాదం పొంచి ఉందని భారత రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కు ను ఓట్ల దొంగలైన జ్ఞానేష్ కుమార్ మోడీ అమిత్ షా లను దేశం నుంచి తరిమి వేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు పిలుపు నిచ్చారు. సోమవారం కోదాడ పట్టణం లోని ఖమ్మం క్రాస్ రోడ్ భగత్ సింగ్ సెంటర్లో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యం లో భగత్ సింగ్ 119వ జయంతి ని పురస్కరించు కొని ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భం గా రాములు మాట్లాడు తూ ప్రజాస్వామ్య దేశం లో ఓటు హక్కును అపహరించే దొంగలను తరిమి కొట్టాలని ఆయన పిలుపు నిచ్చారు. కేంద్రం లో మోడీ అధికారం లోకి వచ్చిన తర్వాత రాజ్యాంగం ప్రసాదించినట అన్ని హక్కుల ను వాటి స్వతంత్ర ను భంగం కలిగిస్తూ రాజ్యాంగ ఉల్లంఘన కు పాల్పడు తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్లో తన మంది బలాన్ని ఉపయోగిం చుకొని చట్టాలను మార్చి తన మనువాద సిద్ధాంతాన్ని అను కూలంగా రాజ్యాంగంల్లో అనేక మార్పులు తెస్తున్నారని ఆయన విమర్శించారు. వాస్తవంగా రాజ్యాంగం ప్రకారం ఎలక్షన్ కమిషన్ నియమించే విషయంలో ప్రధాన మంత్రి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతిపక్ష పార్టీ నాయకులను కలిసి చీఫ్ ఎలక్షన్ కమిషన్ నియమిస్తారని దానికి విరుద్ధంగా 2023లో రాజ్యాంగం లో మార్పులు తీసుకొచ్చి దాన్ని సవరించి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి తొలగించి కేంద్ర మంత్రిని కమిషన్ లో చేర్చు కోవటం రాజ్యాంగ విరుద్ధ మైనది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తప్పుడు పద్ధతుల్ని ప్రజలు, ప్రజాతంత్ర వాదులు మేధావులు అందరూ ఖండించాలని ఈ సంద ర్భంగా విజ్ఞప్తి చేశారు. దేశంలో మోడీ మరోసారి గెలవడం కోసమే ఎలక్షన్ కమిషన్ను అడ్డం పెట్టుకొని ఓట్ల చోరీకి పాల్పడు తున్నారని ఆయన విమర్శించారు. ప్రతిపక్ష పార్టీల ఓటర్ల పైన వంఖ్యంగా మైనారిటీల మీద దాడి జరుగు తుందని ఆయన అన్నారు. ప్రజా స్వామ్య దేశంలో ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉంటుందని కానీ ఆ ఓటును ఈ ంలో జు తొలగించడం అన్యాయం అని అన్నారు. చీఫ్ ఎలక్షన్ కమిషన్ జ్ఞానేష్ కుమార్ ని తొలగించేంత వరకు భగత్ సింగ్ స్ఫూర్తి తో ఉద్యమించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపు ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమం లో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర రావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే సైదా సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకట నారాయణ సిపిఎం పట్టణ కార్యదర్శి ఏం. ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుంజ వెంకటేశ్వర్లు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు ఉత్సవాలకు ఘన ఏర్పాట్లు..

**భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక శ్రద్ధ**



**నల్లగొండ --సెప్టెంబర్ 28 (సత్యనిష్ట)**

నల్లగొండలోని హజరత్ సయ్యద్ షా లతీఫుల్లా ఖాద్రి దర్గా ఉర్సు ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయి. అక్టోబర్ 1 నుంచి మూడు రోజుల పాటు జరగనున్న ఉర్సు ఉత్సవాలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్న నేపథ్యంలో నిర్వాహకులు అన్ని సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సూచనలకు అనుగుణంగా, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలతో మున్సిపల్ శాఖ సహకారంతో దర్గా పరిసరాల్లో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో పనులు చేపడుతుండటంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కార్పొరేటర్ సయ్యద్ సమద్ ఆధ్వర్యంలో ఉర్సు కమిటీ సభ్యులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, భద్రత, విద్యుత్, రాకపోకలు తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పలు ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు దర్గా మెట్ల పనులను పూర్తి చేశారు.

**మూడు రోజుల పాటు ఆధ్యాత్మిక సందడి.**

ఉర్సు ఉత్సవాల్లో భాగంగా అక్టోబర్ 1న మదీనా మసీదు నుంచి గంధం ఊరేగింపు ప్రారంభమై గడియారం సెంటర్, ఆర్పీ రోడ్, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, ఓల్డ్ సిటీ చౌరస్తా, గంజ్ మీదుగా దర్గా మెట్ల వద్దకు చేరుకోనుంది. అనంతరం హజరత్ లతీఫ్ షా వలీకి గంధం సమర్పిస్తారు. అక్టోబర్ 2న అన్నదాన కార్యక్రమం, మెహిల్-ఎ-నాత్ షరీఫ్‌తో పాటు ప్రత్యేక దీపాలంకరణ నిర్వహించనున్నారు. అక్టోబర్ 3న ప్రముఖ గాయకులతో ఖవ్వాలి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉర్సు ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు దర్గా ముతవల్లీలు, ఉర్సు కమిటీ, కార్పొరేటర్లు, నాయకులు సమన్వయంతో కృషి చేస్తున్నారు. భక్తుల సౌకర్యమే ప్రధాన లక్ష్యంగా ప్రతి అంశాన్ని ముందుగానే పర్యవేక్షిస్తూ ఏర్పాట్లు పూర్తి చేయడం అభినందనీయమని పలువురు పేర్కొంటున్నారు. ఈ ఏర్పాట్లలో దర్గా ఇనందర్ ముతవల్లీలు సయ్యద్ సమీ ఉల్లా ఖాద్రి, సయ్యద్ గౌస్ ఖాద్రి, సయ్యద్ సల్మాన్ ఖాద్రీ, ఉర్సు కమిటీ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ హాశం, మసి అడ్వకేట్, ఉర్సు కమిటీ సెక్రటరీ, కార్పొరేటర్ సయ్యద్ సమద్తో పాటు నవీద్, ఫిరోజ్, పాషా, ఇల్యాస్, వెంకన్న తదితరులు పాల్గొంటున్నారు.

## దివ్యాంగులకు ఉచిత సహాయక పరికరాల పంపిణీకి దరఖాస్తుల స్వీకరణ



**నల్లగొండ-సెప్టెంబర్ 28 (సత్య నిష్ట)**:కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (అలిమ్కో) హైదరాబాద్ సంస్థ సహకారంతో నల్లగొండ జిల్లాలోని 33 మండలాల దివ్యాంగుల కు ఉచితంగా సహాయక ఉపకరణాలు పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. బ్యాటరీతో నడిచే మూడు చక్రాల వాహనాలు, చక్రాల కుర్చీలు, కృత్రిమ అవయవాలు, వినికిడి యంత్రాలు, ఆధార కర్రలు, మానసిక వికలాంగుల కోసం ప్రత్యేక విద్యా కిట్లు, మూడు కాళ్ల ఆధార కర్రలు, దృష్టి లోపం ఉన్నవారికి ప్రత్యేక కర్రలు తదితర ఉ పకరణాలు అర్హులకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని దివ్యాంగుల నుండి వినతి పత్రాలు స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వికలాంగులు వచ్చి తమకు కావాల్సిన ప్రత్యేక అవసరము కోసం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ సీనియర్ అసిస్టెంట్ బాలయ్య, జూనియర్ అసిస్టెంట్ శ్రీహరి పాల్గొన్నారు. అర్హులైన దివ్యాంగులు ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం లేదా రేషన్ కార్డు, పాస్పోర్టు పరిమాణ ఫోటో, ప్రత్యేక దివ్యాంగుల గుర్తింపు కార్డు (యూడీఐడీ)తో పాటు అవసరమైన ఇతర ధ్రువపత్రాలతో శిబిరానికి హాజరై తవ దరఖాస్తు అందజేశారు.

## నార్కట్పల్లి పోలీసులు తనపై అన్యాయంగా కేసులు పెట్టారు

**న్యాయం చేయాలని ముప్పిడి మారయ్య కలెక్టర్ కు వినతి పత్రం అందజేత**



**నల్లగొండ-సెప్టెంబర్ 28 (సత్యనిష్ట):** నార్కట్పల్లి పోలీసు వారు నాపై అన్యాయంగా కేసులు పెట్టిన విషయంలో నాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి, నేను అనగా ముప్పిడి మారయ్య, తండ్రి ఎల్లయ్య, కులం మాదిగ, వయసు 68, వృత్తి తాపీ మేస్త్రి, వ్యవసాయం, గ్రామం ఔరవాణి, మండలం నార్కట్ పల్లి, జిల్లా నల్గొండ నివాసిని, నమస్కరించి వ్రాయునది ఏమనగా,

**కొట్లాట కేసులో అన్యాయం**

8 సంవత్సరాల క్రితం ఔరవాణి గ్రామంలో కొట్లాట కేసులో 8 మంది ఉండగా, ఒకరిని తప్పించి నాపై కేసు పెట్టారు.

**భూమి విషయంలో అన్యాయం**

గతంలో మా అన్న ఇస్తాం భూమిని కాసర్ల సత్తిరెడ్డి కొన్నాడు. అందులో నాది 10 గుంటల భూమిని మలుపుకున్నాడు. దాని గురించి నేను నిలదీయగా నాపై ఒక కేసు పెట్టారు. మా బాయి మీద ఉన్న దారి విషయంలో రైతులందరం ఎకరానికి ఒక గుంట చొప్పున బాటకు తీసుకున్నాము. కాసర్ల పిచ్చిరెడ్డి, సత్తిరెడ్డి, నర్సిరెడ్డి ఈ ముగ్గురికి 18 ఎకరాల భూమి ఉండి, కేవలం 4 గుంటలు మాత్రమే బాటకు తీశాడు. మాతోపాటు వారు కూడా బాటకు తీయాలి, లేనిచో పోనివ్వను అని ఆపినందుకు నార్కట్ పల్లి ఎస్.ఐ విష్ణు గారు నాపై కేసు పెట్టారు.

**అన్నదమ్ముల భూమి వివాదం**

02-03-2019 లో ముప్పిడి నరసింహ, పరమేష్ అశోక్ నరేష్ తండ్రి లింగయ్య వీర భాగంలోఎక్కువ ఉన్నందున 9 గుంటల భూమి నాకు ఇచ్చారు. మళ్లీ 10-03-2024 నాడు లింగయ్య. దంపతులు నలుగురు కలిసి దౌర్జన్యంగా గుంజుకున్నారు. మళ్లీ 04-01-2025 నాడు పోలీస్ స్టేషన్ లో క్రాంతి కుమార్ ఎస్.ఐ సమక్షంలో, గ్రామ పెద్దల సమక్షంలో

***6 గుంటల భూమి నాకు ఇచ్చి,***

అన్నదమ్ములందరూ సంతకం పెట్టి పట్టా చేస్తామని ఒప్పుకున్నారు. కానీ మళ్లీ నేను లేని సమయంలో దౌర్జన్యంగా, సేద్యం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. వారికి పోలీసు వారు సహకరిస్తున్నారు. ఇది పోలీసు వారి దౌర్జన్యం. సివిల్ మేటర్ లో జోక్యం చేసుకుని, అదనంగా నాపై కేసులు పెడుతున్నారు. కాబట్టి తమరు దయచేసి మళ్లీ ఇంక్వైరీ చేయించి, నాపై పెట్టిన అక్రమ కేసుల విషయంలో చట్టరీత్యా చర్య తీసుకుని నాకు న్యాయం చేయవలసిందిగా కోరుచున్నాను. నాటి కేసులో అప్పటి నార్కట్పల్లి ఎస్ఐ శ్రీనివాసరావు, ఏఎస్ఐ వీరస్వామి లు తన పేరును కావాలని ఎఫ్ ఐ ఆర్ లో ఎక్కించారు అని అన్నారు.